## సరితా కళ్యాణము - by అరుణ బీరకాయల



"హల్లో డింపూ.. ఊ చెప్పు.. ఏంటీ సంగతులు?" అని ఫోన్ మోగగా ఎత్తి మాట్లాడింది సరిత తన స్నేహితురాలు డింపూ తో.

"ఆ ఆ హల్లో నే.. నేనేం చెప్పేదీ? నువ్వే చెప్పు. ఆంటీ, అంకుల్ ఎలా ఉన్నారు? ఏంటీ? మొన్న ఆదివారం చేస్తా అని చెయ్యలేదు? బిజీ నా మేడం?" అంది డింపూ.

"లేదు డింపూ బిజీ ఏం లేదు. ఊరికే" అంటూ బియ్యం కడుగుతూ చెప్పింది సరిత.

"ఏంటీ మళ్ళీ ఆ అబ్బాయి గురించి బెంగ పడుతున్నావా?!" అని అడిగింది డింపూ. ఈ వాదన గత నాలుగు నెలలుగా సాగుతోంది కానీ ఎటూ తేలదు! అటు పక్క నుండి నిశబ్దం! సరిత ఏం మాట్లాడలేదు!

"ఏంటి ఆంటీ, అంకుల్ ఉన్నారా అక్కడ?"

"సరే లే! రిషీ ఎలా ఉన్నాడు? మీ తిరుపతి ప్రయాణం ఎలా అయ్యింది?" అని మాట మార్చింది సరిత.

"అది కాదే.. నాకు అర్ధం అయ్యింది కానీ ఎన్నాళ్ళు ఇలా ఈ విషయం మీద టెన్షన్ పడతావ్? అంత ఇష్టం ఉన్నప్పుడు చెప్పెయ్యొచ్చు కదా ఆ అబ్బాయి కో మీ నాన్నగారి కో? మనకి ఎన్ని వాదనలు అయ్యాయి చెప్పు ఈ విషయం లో? ఏదో ఒకటి తేల్చుకో. ఎలానే ఇలా అయితే? నీ భవిష్యత్తు గురించి ఆలోచించవా? ఎన్నాళ్ళు ఇలా ఉంటావ్ చెప్పు?" అని ప్రశ్నల వర్షం కురిపించింది డింపూ.

* * *

"ఏంటీ నాన్నా? అమ్మ చెప్పింది నిజమేనా? వాళ్ళు పెళ్ళి చూపులకి వస్తున్నారా? నా ఫొటో ఇచ్చినప్పుడు వాళ్ళ అబ్బాయి ఫొటో కూడా ఇవ్వాలి అని తెలీదా? మీరెందుకు నాన్నా వాళ్ళు ఇవ్వనిది నా ఫొటో ఇచ్చేసారు? ఇంతవరకూ అసలు అబ్బాయి ఎలా ఉంటాడో చూడలేదు! అబ్బాయి అమెరికా లో ఉంటాడంట! వీళ్ళు ఇక్కడ నన్ను చూడడానికి వస్తున్నారు! అసలు నా క్లాస్ లో ఆల్రెడీ ముగ్గురు వీసా కి వెళ్ళి వచ్చారు. నేనే ఇలా ఉన్నా ఇంకా" అంటూ గయ్యి గయ్యి మంటోంది సరిత.

"అది కాదు రా.. నీకు ఇప్పుడు పెళ్ళి ఇష్టం లేదు. అది అడ్డం పెట్టుకొని ఇవన్నీ అంటున్నావ్. నీకు తెలియనిది ఏముంది మన సొసైటీ లో? ఇలానే కదా జరుగుతుంది? ఆలోచించి చూడు. ఈ ఒక్కటీ చూద్దాం. విశ్వం మావయ్య మరీ మరీ చెప్పారు మంచి సంబంధం అని. అయినా ఇదేం అంత ఫార్మల్ కాదు. ఏదో వాళ్ళు ఈ ఊరు వచ్చారంట. సరే పని లో పని ఫొటో లో కన్నా పర్సనల్ గా చూసి పోతాం అన్నారు. అబ్బాయి వచ్చాక ఫార్మల్ గా మళ్ళీ చేస్తారు" అని నచ్చచెప్పారు సరిత ని వాళ్ళ నాన్నగారు.

బుంగ మూతి పెట్టుకొని లోపలకి వెళ్ళటం తప్ప ఇంకేం చేస్తుంది? అబ్బాయి తలిదండ్రులు వచ్చి చూసి వెళ్ళారు. వెళ్ళిన రెండో రోజే ఫోన్ చేసి అమ్మాయి నచ్చింది అబ్బాయి వచ్చే నెల వస్తాడు. ఈలోపు వీలయితే మాట్లాడతాడు అని చెప్పారు. సరిత కి ఏం చెయ్యాలో తోచట్లేదు! తన

తలిదండ్రులు, చుట్టాలూ కూడా చెప్పారు మంచి సంబంధం.. అంత గా కాకపోతే పెళ్ళి అయ్యాక చదువుకోమని!

శనివారం పొద్దు పొద్దున్నే.. "లే లేవే వేగిరం లే. ఆ అబ్బాయి కాల్ చేసాడు. ఇంకా పడుకొని ఉన్నావ్ అని చెప్తే బాగుండదు అని బాత్ రూమ్ లో ఉన్నావ్ ఇంకో 10 నిమిషాల్లో చెయ్యమని చెప్పాను" అని సరిత ని కుదిపి కుదిపి లేపి చెప్పింది వాళ్ళ అమ్మ. ఏదో ఘన కార్యం చేసినట్లు!

నిద్దర మత్తులో పింటూ గబుక్కున లేచి.. "ఆ బాత్ రూమ్ లో ఉంది అని చెప్తే బాగుందేం!?" అని వెటకారం గా అనుకుంటూ లేచి పళ్ళుతోముకోమంటే తోమకుండా వెళ్ళింది హాల్ లోకి. నాన్న ఒక లుక్ ఇచ్చేసరికి అటు నుండి అటు వెళ్ళి పళ్ళు తోమి వచ్చి కూర్చుంది ఫోన్ పక్కన.

ఫోన్ మోగింది. ఎత్తి, "హలో?" అని అంది సరిత.

"ఆ హలో. ఎలా ఉన్నారు? నేను.. కార్తీక్" అని మొహమాట పడుతూ అడిగాడు.

"ఆ ఆ హలో. బాగున్నాను. ఉమ్.. నా పేరు సరిత"

"ఓహ్ వో మంచి పేరు! ఏం చేస్తున్నారు?"

"ఇప్పుడే నిద్దర లేచాను."

"హొయ్యో!" అని పక్కన ఏదో సర్దుతున్నట్టు నటిస్తూ ఒక చెవు ఇటు వేసిన సరిత అమ్మ తల బాదుకుంటూ, కోపం గా చూసింది తన వైపు.

"ఓహ్ ఓకె. రాత్రి ఆలస్యం గా పడుకున్నారా?" అని ఏం మాట్లాడాలో తెలీక అడిగాడు అవతల అబ్బాయి.

"ఆ సినిమా చూసాను" అని చెప్పింది. మళ్ళీ వాళ్ళ అమ్మ నెత్తి కొట్టుకుంది.

ఇలా ఏవో గాలి లో ప్రశ్నలు వేసి అయ్యింది అనిపించారు.

"ఏంటే నువ్వూ? అలా అంటావ్?" అని ఫోన్ పెట్టిన వెంటనే క్లాస్ పీకింది సరితకి వాళ్ళ అమ్మ.

"ఏంటీ? నిజమే గా చెప్పాను?! నిన్న రాత్రి సినిమా చూసి లేట్ గా పడుకున్నా. ఇప్పుడే గా లేచాను?" అని చెప్పి, పక్కన పేపర్ చదువుతూ, ఇదంతా విని తనలో తను నవ్వుకుంటున్న వాళ్ళ నాన్న వైపు ఒక కొనచూపు చూసి తన గది లోకి వెళ్ళింది మళ్ళీ.

అబ్బాయికి ఇప్పుడప్పుడే పెళ్ళి చేసుకోవాలని లేదు. ఇప్పుడే చదువయ్యి ఉద్యోగం వచ్చింది. ఒక సంవత్సరం తరువాత చేసుకుంటా మర్రో అంటే, వద్దు గాక వద్దని సంబంధాలు చూసారు. ఇప్పుడు ఈ మాట్లాడ్డం ఒకటి. ఏమన్నా అంటే M.Tech అయ్యాక MS చెయ్యకుండా ఉద్యోగం చేసుంటే ఈ

పాటికి పెళ్ళి చేసేవాళ్ళము కదా అని సమర్ధించుకుంటారు!

రెండ్రోజులు అయ్యాక కార్తీక్ పెద్దవాళ్ళ దగ్గర నుండి ఫోన్ వచ్చింది.

"ఆ అయ్యో పరవాలేదండీ. ఇలాంటి విషయాల్లో మొహమాటాలు వద్దు లెండి. మీరు అలా ఏం అనుకోవద్దు ఏమీ మనసులో పెట్టుకోవద్దు. మామూలుగానే ఉండండి. ఆ రైట్ అండీ. విశ్వం తో నేను మాట్లాడతా లెండి" అని చెప్పి ఫోన్ పెట్టేసారు సరిత నాన్న.

ఏమిటా అని అందరూ ఆత్రం గా చూస్తూ ఉంటే, "సంబంధం తప్పింది. అబ్బాయికి అంతగా నచ్చలేదంట సరిత. పోన్లే ఏదో ఒకటి స్పష్టం గా చెప్పారు నాన్చకుండా. కొంచం మొహమాట పడ్డారు పాపం! కానీ ఏదైనా మన మంచికే! ఒరే సరితా రెడీ చేసుకోరా అన్నీ.. వచ్చేవారం వీసా కి వెళ్దాం" అని చెప్పి వాతావరణం కొంచం తేలిక చెయ్యడానికి ప్రయత్నించారు.

* * *

"డింపూ నీ బేగ్ అదుగో. ఉమ్ ఇంక అన్నీ వచ్చినట్లే కదా?" అంటూ సామాన్లన్నీ ట్రాలీ లోకి చేరదిద్ది ఎయిర్ పోర్ట్ లో బేగేజ్ క్లెయిం దగ్గర రెడీ గా ఉన్నారు. డింపూ అటూ ఇటూ చూస్తోంది తన అన్నయ్య స్నేహితుడు కోసం. అతను అదే యూనివర్శిటీ లో చదువు పూర్తి చేసుకోబోతున్నాడు. డింపూ నీ, సరిత నీ ఎయిర్ పోర్ట్ నుండి పికప్ చేసుకుంటానని చెప్పాడు కానీ ఇంకా రాలేదు. అంతలోనే పరిగెత్తుకుంటూ వచ్చారు.

"Hi సుబ్బన్నా ఎలా ఉన్నావ్?"

"హే డింపూ సారీ రా లేట్ అయ్యింది! ఎలా అయ్యింది ప్రయాణం? ప్రోబ్లం ఏమీ లేదు కదా? సామాన్లు అన్నీ వచ్చాయి కదా? వెళ్ళడానికి రెడీ యేనా? ఆ అన్నట్లు ఇతను కార్తీక్. మా ఫ్రెండ్ / రూమ్మేట్" అని చెప్పి కార్తీక్ వైపు చూసాడు. కార్తీక్ మొహం చాలా తేడా గా ఉంది! ఏమిటో ఇబ్బంది పడుతున్నాడు! మొహమాట పడుతూ Hi చెప్పాడు అందరికీ కలిపి.

"ఇను మా ఫ్రెండ్ సరిత" అని చెప్పి సరిత ని పరిచయం చేసింది.

సరిత నవ్వుతూ అందరినీ పలకరించింది. డింపూ, సరిత ఇంజనీరింగ్ లో క్లాస్ మేట్స్, మంచి స్నేహితురాళ్ళు కూడా. కలిసి అప్లై చేసారు ఇదే యూనివర్శిటీ కి. డింపూ అసలు పేరు కామాక్షి కానీ ఆమెను ఇంట్లో డింపూ అని పిలిచేవాళ్ళు బుగ్గ సొట్టలు ఉంటాయి అని! సరిత కి ఆ పేరు నచ్చి అలానే పిలవసాగింది.

మొట్టమొదటి సారి అమెరికా లో అడుగుపెట్టారు ఎయిర్ పోర్ట్ అవతల.. అంతా మంచి జరగాలి అని మనసులో కోరుకుంటూ. ఇద్దరి సామాన్లు కి రెండు కార్లు అవసరం అని కార్తీక్ కార్ ఉన్నా, సుబ్బు కార్ రెంట్ చేసుకొని తెచ్చాడు. సామాన్లు సర్దుతున్నంతసేపూ కార్తీక్ ఏదో లోకం లో ఉండి ఆలోచిస్తున్నాడు. అవకాశం వచ్చినప్పుడు "ఏమయింది రా?" అని సుబ్బు అడిగాడు కానీ ఏమీ లేదు అని చెప్పేసాడు! డింపూ, సుబ్బు ఒక కార్ లో వెళ్దాం అని అనుకొని, కార్తీక్ ని ఒక్కడు

ఎందుకు అని సరిత ని తన కార్ లో పంపచ్చు అనుకున్నారు. కానీ కార్తీక్ ఏదో చెప్పి సరిత ని కూడా సుబ్బు కార్ లో వెళ్ళేటట్టు చూసాడు.

డింపూ, సరిత కోసం వాళ్ళ అపార్ట్ మెంట్ కాంప్లెక్స్ లోనే ఒక అపార్ట్ మెంట్ ని చూసాడు సుబ్బు స్కూల్ కి దగ్గర అని. డింపూ, సరిత ఇద్దరూ అర్కిటెక్చర్ ఇంజినీరింగ్ అయినా డింపూ ప్లానింగ్ మేజర్ లోకి వెళ్ళింది. సరిత మాత్రం ఆర్కిటెక్చర్ లోనే మాస్టర్స్ చేద్దాం అని అనుకుంది. అంతా సెటిల్ అయ్యి ఫండింగ్ గట్రా బ్రతకడానికి సరిపడా వచ్చి చదువులు బాగానే సాగుతున్నాయి. మొదటి సెమిస్టర్.

కార్తీక్ అదే యూనివర్సిటీ లో కంప్యూటర్స్ లో మాస్టర్స్ చేసి మూడు నెలలై ఉద్యోగం మొదలు పెట్టాడు. సుబ్బు తన జూనియర్. ఇంకొక సెమిస్టర్ ఉంది గ్రాడ్యుయేట్ అవ్వడానికి. అదే ఊర్లో కార్తీక్ కి ఉద్యోగం దొరకడం తో ఇంకో అపార్ట్ మెంట్ తీసుకోకుండా స్కూల్ స్నేహితులతోనే ఉంటున్నాడు.

నెమ్మది నెమ్మదిగా కార్తీక్ కి ఇబ్బంది కలిగించే భావం పోయింది డింపూ, సరిత ని కలిసేటప్పుడు. అప్పుడప్పుడు ఏదయినా అవసరం వస్తే Wal Mart కో, బేంక్ కో తీసుకువెళ్ళే వాడు సుబ్బు కార్ లేనప్పుడు. ఇంటికి కూడా సుబ్బు తో కలిసి వచ్చేవాడు అప్పుడప్పుడు.

సరిత, డింపూ కి ఒక సెమిస్టర్ కావస్తోంది. ఆ ఊరు కి రెండు గంటల దూరం లో ఒక గుడి ఉంది అని చెప్పగా డిసెంబర్ లో శెలవలు అప్పుడు వెళ్ళి ఆ చుట్టుపక్కల ఇంకేమైనా చూపిద్దాం అని సుబ్బు అనుకున్నాడు. శెలవలు రానే వచ్చాయి. చిన్నప్పుడు స్కూల్ లో చదివేటప్పుడు శని ఆది వారాల్లో కానీ శెలవల్లో కానీ అమ్మా, నాన్న ఎక్కడికైనా తీసుకువెళ్తారని ఆశపడతారు. పెద్దయి కాలేజ్ లో చేరాక తమంతట తాము వెళ్ళే స్వాతంత్రం, అవకాశం దొరుకుతుంది. కానీ దేశం కాని దేశం వచ్చాక మళ్ళీ ఆ స్వాతంత్రం ఉన్నా అవకాశాలు తగ్గుతాయి. మెల్లిగా అలవాటు పడి, కొంచం సంపాదించాక తమంతట తాము వెళ్ళొచ్చు కానీ వచ్చిన కొత్తలో మాత్రం మళ్ళీ చిన్నతనం గుర్తుకు వస్తుంది!

శలవలు వచ్చీ రాగానే సుబ్బు ఒకరోజు ఇంటికి వచ్చి చెప్పాడు ఇలా బయటకు డ్రైవ్ కి వెళ్దాం అని. అంతే ఇంక సరిత, డింపూ ఆనందం పట్టలేకపోయారు. ఇంకో రెండు రోజుల్లో ప్రయాణం. ఒక్కరోజు లో తిరిగి వచ్చేస్తున్నా ఆ ఆనందం వేరు! కావలసినవి సర్దుకొని దారిలో షాప్ లో డ్రింక్ లూ, తినుబండరాలు తీసుకొని వెళ్ళారు గుడికి.

దర్శనం చేసుకొని, అర్చన చేయిద్దాం అని వాళ్ళ చాన్స్ కోసం ఎదురు చూస్తున్నారు.

అర్చన చేసే ముందు కొబ్బరి కాయలూ, పువ్వులూ ఇచ్చి గోత్రం, ఇంటిపేరు, తమ పేరు, ఇంట్లో వాళ్ళ పేర్లూ చెప్పే ఆచారం నడుస్తోంది. అందరూ చెపుతున్నారు యధావిధిగా కార్తీక్ కూడా చెప్పాడు. ఉన్నట్టు ఉండి కలుక్కు మంది సరిత కి. ఇన్నాళ్ళూ తెలిసిన కార్తీక్ ఎవరో కాదు ఇక్కడికి వచ్చేముందు తనను కాదన్న ఆ మొదటి సంబంధం! కార్తీక్ తన ఫోటో చూసాడు అందుకే ఎయిర్ పోర్ట్ లో చూడగానే పోల్చాడు కానీ సరిత ఇంకా పోల్చుకోలేదు అని గ్రహించి మామూలుగా ఏమీ ఎరుగనట్లు ఉన్నాడు. అందుకే తను గ్రహించలేదు కూడా అర్చనకు పేరు చెప్పబోయే ముందు సరిత

పోల్చుకుంటుంది అని!

గుడి లో దర్శనం అవ్వగానే అందరూ బయటకు వచ్చారు. సరిత కి చాలా ఇబ్బంది గా ఉంది. ఇంటికి ఎప్పుడు వెళ్ళిపోదామా అన్నట్లు ఉంది. వెళ్ళినా రేపటి నుంచి అసలు ఎలా తప్పించుకోవాలి అని ఆలోచనల్లో పడిపోయింది.

ఏదో ఆలోచనల్లో మునిగి మౌనం గా ఉంది అని తెలుసు కానీ విషయం ఏమిటో డింపూ కి తెలీదు. రెండు మూడు సార్లు కదిపి చూసింది కానీ ఏం లాభం లేకపోయింది. ఇలా ఉంటే బాగుండదు అని మళ్ళీ మామూలుగా ఉన్నా కార్తీక్ తో మాత్రం ఇంతకు ముందు లాగా ఉండడానికి తనకి ససేమీరా ఇష్టం లేదు.

తన ఒక్క రోజు ప్రవర్తన లో కార్తీక్ గ్రహించాడు. ఎప్పటికయినా తెలియాల్సిందే కదా.. ఇన్నాళ్ళకు తెలిసింది అని అనుకొని ఉండిపోయాడు.

మర్నాడు నుండి సుబ్బు, కార్తీక్ ఎదురుపడినా మొహమాటం తో కూడిన పలకరింపు చేసేది. సుబ్బు ఒక్కడు ఉంటే బాగానే ఇంతకు ముందు లాగ ఉండేది. కలిసి ఏదయినా గెట్ టుగెదర్స్ అయినా ఎక్కువ సార్లు తప్పించుకుంటూనే ఉంది. కార్తీక్ ఇదంతా గమనిస్తున్నా మొహం లో అదే పాత స్నేహపూరితమైన చిరునవ్వు మారలేదు. డింపూ రెండు సార్లు గట్టిగా సరిత ప్రవర్తన ని ప్రశ్నించగా విషయం తెలిసింది. రెండు నెలలు ఇలాగే సాగింది.

సుబ్బు గ్రాడ్యుయేట్ అయ్యి పార్ట్ టైమ్ ఉద్యోగం వచ్చింది అదే ఊర్లో. కార్తీక్, సుబ్బు కలిసి వెళ్తారు పని కి. ఎందుకంటే కార్తీక్ వెళ్ళే దారిలోనే సుబ్బు ఆఫీస్ ఉంది. సరిత, డింపూ ల రెండో సెమిస్టర్ బాగానే సాగుతోంది. వచ్చే సెమిస్టర్ లో ఏదైనా ఇంటర్న్ షిప్ లాంటిది చెయ్యమని సరిత ప్రొఫెసర్ సలహా ఇచ్చారు.

ఇప్పుడు జరుగుతున్న సెమిస్టర్ లో కూడా ఆర్కిటెక్చర్ విద్యార్థులు బయట కంపెనీ ల నుండి చిన్న చిన్న డ్రాఫ్టింగ్ పనులు ఒప్పుకోవచ్చు. సరిత తన రెండో ప్రొజెక్ట్ చేస్తోంది.

మొదటి ప్రొజెక్ట్ లో తన పనితనం మెచ్చి రెండో ది కూడా తనకే ఇచ్చారు. వీలయితే అక్కడే సమ్మర్ లో ఇంటెర్న్ షిప్ చెయ్యొచ్చని హామీ ఇచ్చారు. అదృష్టవశాత్తూ అది ఒక కోర్స్ కింద కూడా భావించచ్చు అని వాళ్ళ ప్రొఫెసర్ చెప్పగా చాలా ఆనంద పడింది. డింపూ మాత్రం యూనివర్శిటీ లోనే కొన్ని కోర్స్ లు పూర్తి చేద్దాం అని నిర్ణయించుకుంది.

సమ్మర్ లో ఇంటర్న్ షిప్ పక్క ఊర్లో అవ్వడం తో ఎలా వెళ్ళడం అనేది సమస్యగా మారింది. పట్టుమని నాలుగు నెలల పని కోసం కార్ ఎందుకు, చిన్న ఊరు, కార్తీక్, సుబ్బు వెళ్ళే దారిలోనే కాబట్టి వాళ్ళతో వెళ్ళమని నచ్చచెప్పింది డింపూ. ఆ మాటకే కళ్ళెర్ర చేసి ససేమీరా వెళ్ళను అని తక్కువ లో దొరికే పాత కార్ ల కోసం వేట మొదలు పెట్టింది సరిత.

కార్తీక్ కి సరిత ప్రవర్తన సహజం అని తెలిసినా ఎప్పటికైనా మామూలుగా మాట్లాడుతుంది అనే ఆశ ఉంది. సరిత అంటే తనకు తెలియకుండానే ఇష్టం కూడా మొదలయ్యింది! ఎప్పుడు

మొదలయ్యిందో తెలియలేదు కానీ సరిత రెండు రోజులు కనిపించనప్పటికి తను పడ్డ ఆ ఆందోళన అతనిని ఆలోచనల్లో పడేసింది. తను పెద్ద అందగత్తే ఏమీ కాదు కానీ ముందు జరిగిన సన్నివేశాలు, తన నిరాడంబరత, మంచితనం, ఫ్రాంక్ నెస్, ఇండిపెండెన్స్ అతనికి చాలా నచ్చాయి. ఎందుకో వద్దనుకున్న పరిచయం మళ్ళీ తన ముందు ఇలా ఎదురుపడటం.. ఇదంతా ఏదైనా చెప్తోందా!? తను ఎదురుపడ్డా? నాకు ఆమె ఎందుకు నచ్చింది? మళ్ళీ ఏదైనా మాయ జరిగే అవకాశం ఉందో లేదో తెలియదు కానీ నాకు తెలిసి ఎదురొచ్చిన ఈ అవకాశం నేను వొదులుకోను. పెద్దలకి నచ్చచెప్పడం పెద్ద విషయం కాదు. కానీ ఆమె మనసు మార్చే ప్రయత్నం లో ఉంటాను అని నిర్ణయించుకున్నాడు.

సరిత కి అతి తక్కువ లో దొరికే మంచి కార్ లు ఏవీ దృష్టిలోకి రావట్లేదు. తను అనుకున్న ధర కోసం చూస్తే కార్ లు రేపో మాపో పుటుక్కుమనేటట్టు ఉన్నాయి.

ఇంటెర్న్ షిప్ లో జాయిన్ అవ్వడానికి ఎన్నో రోజులు లేవు ఇంక! తన తాపత్రయం చూసి సుబ్బు కూర్చోపెట్టి మాట్లాడేదు. అతనికి నిజం చెప్పాలని ఇష్టం లేక మొహమాటం తో చెప్పినది అంతా ఓపిగ్గా వింది. ఏమి చెయ్యాలో తోచట్లేదు! వేరే దారి లేదు కానీ ఎలాగయినా అది తప్పించుకొనే ఆఖరి ప్రయత్నాల కోసం ఆలోచిస్తోంది.

డింపూ పలు సార్లు చెప్పింది కానీ తను సరిత వైపు నిల్చొని ఆలోచిస్తే సరిత చేసిన పనే చేసి ఉండేది అని అర్ధం చేసుకొని గట్టిగా చెప్పడానికి ముందుకు వెళ్ళలేదు.

డింపూ క్లాస్ నుండి ఇంటికి వచ్చేసరికి సరిత లేదు. సరిత మనసు బాగోలేకపోతే అలా బయటకు వెళుతుంది అని తెలుసు అందుకే ఎక్కువ ఖంగారు పడకుండా తను వచ్చేవరకూ ఆగుదాం అనుకుంది.

సరిత కి ఏం చెయ్యాలో అస్సలు తోచలేదు. కొంచం సేపు ఎలాంటి బస్ సదుపాయం లేని ఆ ఊరుని తిట్టుకుంది, తనకున్న కొన్ని బాధ్యతలవల్ల ఈ నాలుగు నెలలకీ కార్ కొనుక్కోలేకపోయింది, ఉన్న ఒక్క అవకాశం లో ఒక వింత తిరకాసు ఉంది, అలా అని ఒక మంచి అవకాశం వదులుకోవాలని లేదు! ఏమి చెయ్యాలి? ఏమి చెయ్యాలి? అన్న ప్రశ్నలు తల లో గిర్రున తిరుగుతుండగా.. "సరితా" అనే పిలుపు వినబడింది వెనుక నుండి.

తిరిగి చూస్తే అది కార్తీక్. పిలిచినా మొహం తిప్పుకొని వెళ్ళిపోవడం ఇష్టం లేక అలానే నిలుచొని ఉంది. కార్తీక్ పరిగెత్తుకుంటూ వచ్చి.. పక్కన నిల్చొని మాట్లాడసాగాడు.

"ఎలా మొదలు పెట్టాలో తెలిదు. నీకు తెలియనిది కాదు. ఆ కారణం కోసం మంచి అవకాశం పోగొట్టుకుంటావని అనుకోను. నేను అప్పుడు ఎందుకు అలా చేసానో చెప్పడం ఇప్పుడు సబబు కాదు. అవసరం లేదు కూడా. కానీ నాకు తెలిసి నా ప్రవర్తన వల్ల నీకు ఏమీ ఇబ్బంది కలిగించలేదు. అఫ్ కోర్స్ అసలు పరిస్థితే కొంచం ఇబ్బందిగా ఉంది నేను అర్ధం చేసుకోగలను. నీ ప్లేస్ లో ఎవ్వరు ఉన్నా అలానే చేసేవాళ్ళు. నా నుంచి నాకు తెలిసి ఒకే ఒక్క దానికి సంజాయిషీ చెప్పాలేమో. నిన్ను చూసిన వెంటనే ఎయిర్ పోర్ట్ లో నాకు అర్ధం అయ్యింది కానీ నీకు చెప్పకుండా అలా కలిసి ఉండటం నేను చేసింది తప్పో ఒప్పో తెలీదు. చెప్పి ఇంకా ఇబ్బంది పెట్టే కన్నా ఇదే బెటర్

అనిపించి ఇలా చేసాను. ఒక వేళ నీకు నేను ఎవరో తెలియక పోతే ఫస్ట్ సెమిస్టర్ లో ఉండేటట్లు ఉండేదానివే కదా? ఇప్పుడు నా కార్ లో వచ్చేదానివి కాదా? అలాగ ఉండటానికి ఏమైనా అవకాశం ఉందా నీకు? నేను అలా ఉండాలని ఎప్పుడో నిర్ణయించుకున్నా. నువ్వేం చెయ్యాలో నేను చెప్పడం కాదు. ఈ పరిస్థితి కొంచం తేలిక అవ్వాలంటే ఇంకా పాతది జరగనట్లు ఉండటమే మంచిది అని నాకు అనిపించింది. ఎల్లుండి నీ ఇంటర్న్ షిప్ మొదలు అవుతుంది అని తెలుసు. ఇవన్నీ పక్కన పెట్టి మీరు వచ్చిన పర్పస్ చక్కగా పూర్తి చేసుకొని వెళ్ళండి. ఎల్లుండి నుండి నువ్వు, సుబ్బు నేను వర్క్ కి వెళదాం. ఓకే నా?" అని చెప్పి సమాధానం కోసం చూస్తున్నాడు.

"కరెక్టే కానీ నాకు కూడా సెల్ఫ్ కాన్షియస్ గా ఉంటుంది కదా. ఇన్నాళ్ళూ అంజాన్ కొట్టి ఇప్పుడు అవసరానికి వాడుకున్నట్లు ఫీలింగ్ వస్తుంది కదా? మీరు ఎంత కాదన్నా కనీసం కొన్నాళ్ళు నాకు అలా అనిపిస్తుంది. మీరు మాత్రం అలా అనుకోవద్దు. మీ ఆఫర్ కి చాలా థాంక్స్! నేను వస్తాను ఎల్లుండి నుండి." అని సమాధానం చెప్పింది.

మనసు ఎంతో తేలిక అయ్యింది కానీ కొన్ని అర్ధం పర్ధం లేని ఆలోచనలు ఇంకా ఒక మూల ఉన్నాయి. కొన్నాళ్ళు పడుతుంది అని తెలుసు తనకి. ఇంటికి నవ్వుకుంటూ వచ్చింది. డింపూ వంట చేస్తుంటే వెనక్కి వచ్చి ఫట్ మని ఒక్కటి పీకింది వెనకాల. డింపూ కి ఇది అలవాటే! ఆనందం వచ్చినా బాధొచ్చినా పట్టలేము సరిత ని అని!

"ఆ ఆ కక్కు! ఇంకేంటి ఆలశ్యం?" అని అసలు విషయం సరిత ద్వారా తెల్సుకుంది.

సుబ్బు తో పాటు కార్తీక్ కార్ తీసేసరికి ఎదురుకుండా టిప్-టాప్ గా రెడీ అయ్యి మేడం గారు నిల్చున్నారు. డ్రైవర్ గారు వచ్చి ఎక్కించుకొని దారిలో సుబ్బు ని దింపి, మధ్యలో సరిత ని దింపి బెస్ట్ ఆఫ్ లక్ చెప్పి, తను ఆఫీస్ కి వెళ్ళాడు.

ఇలా నాలుగు నెలలు గడిచాయి.

మళ్ళీ శెలవలకి గుడి కి వెళ్ళారు అందరూ కలిసి. ఈసారి మంచి మంచి వార్త తో వెళ్ళారు. అదే డింపూ పెళ్ళి కుదిరింది! అబ్బాయి పేరు రిషి. చదువు అవ్వగానే పెళ్ళి.

సుబ్బు కి ఉద్యోగం పక్కా అయ్యింది! తిరుగు ప్రయాణం లో కార్తీక్ చెప్పాడు తను ఇండియా వెళ్తున్నాడని నెల రోజులకి.

సుబ్బు, డింపూ ఏడిపించారు పెళ్ళి కోసం వెళ్తున్నాడా అని! సరిత మాత్రం ఏమీ అనలేకపోయింది! నవ్వి ఊరుకోవడం తప్ప!

శలవలు తరవాత వచ్చే సెమిస్టర్ లో ఆఖరి కోర్స్ లు తీసుకొని ప్రోజెక్ట్ పూర్తి చేసి వచ్చే ఏడాది గ్రాడ్యుయేట్ అవ్వాలని ప్లాన్ సరిత, డింపూ కి. అన్నీ అనుకున్నట్లే సాగుతున్నాయి.

కార్తీక్ కి తన మనసులో భావన ఇన్నాళ్ళ పరిచయం తో ఇంకా బలపడింది. ఇండియా వస్తున్నాడని తెలిసి తన వాళ్ళు ఎన్ని సంబంధాలు చూద్దాం అన్నా వద్దు కాక వద్దు అని కూర్చున్నాడు. ఇంట్లో

వాళ్ళకి పుట్టాల్సిన పిపరీత ఆలోచనలు పుట్టాయి. "ఒరేయ్ బాబూ తెల్లమ్మాయిని కానీ తెస్తున్నావా?" అని వాళ్ళ అమ్మ ఏడుస్తూ అడిగిన పరిస్థితి కూడా ఏర్పడింది! లేదు అని వాళ్ళకు సరైన నమ్మకం కలిగించి సెట్టుకొచ్చాడు. ఇండియా పెళ్ళాడు.

కార్తీక్ ఇండియా వెళ్ళే వరుకు ఏమీ అనిపించలేదు కానీ తను వెళ్ళాక సరిత కి తెలియని దిగులు మొదలయ్యి, ఇన్నాళ్ళ మధురానుభూతులు స్మరణలో మునిగింది తన మనసు! ఒక్కసారి ఇష్టం మొదలయ్యాక ఇంక ఆ వ్యక్తి ఎందుకు నచ్చారు అంటే ఏమని పివరిస్తుంది మనసు? తను చేసే ప్రతి పనీ నచ్చిందని ఒక్క మాట లో చెప్పేస్తుంది పాపం అన్నీ వర్ణించుకుంటూ రాలేక! డింపూ కి పిషయం చెప్పింది. కానీ ఇది ఎలా డీల్ చెయ్యాలో ఆలోచించలేదు!

ఆలోచించడానికి భయం! నాన్నగారు మళ్ళీ ఒప్పుకుంటారా? పద్దతి కాదేమో!? మరి ఇది ఇలా వదిలేయ్యాలా? రోజు రోజుకీ ఈ ఆలోచనలు ఎక్కువ అయ్యాయి. కార్తీక్ ఎవరైనా అమ్మాయిని చూసుకొని వస్తాడేమో ఇండియా వెళ్ళి? అసలు కార్తీక్ ఏమనుకుంటున్నాడు?"

కార్తీక్ ఇండియా నుండి రాగానే తను అక్కడ ఏమైనా సంబంధాలు చూసాడేమో అనే ఆందోళన పుట్టింది. మాటల్లో కాదని తెలుసుకొనేంతవరకూ మనసుకి ప్రశాంతత కలగలేదు!

సెమిస్టర్ అయిపోవచ్చింది. ఈసారి శెలవలకి డింపూ, సరిత ఇండియా వెళ్తున్నారు. అన్ని ఏర్పాట్లు చేసుకొని, ప్రోజెక్ట్ పూర్తి చేసుకొని, కొంచెం పని ఉంచి వచ్చాక చేసుకొని ఉద్యోగం వెతుక్కోవడం మిగిలింది! ఇద్దరూ బయలుదేరారు. డింపూ కి డవుట్ వచ్చి అడిగింది మళ్ళీ సరిత ని.

"అవునూ ఇప్పుడు నువ్వు వెళ్ళాక మీ వాళ్ళు సంబంధాలు తప్పక చూస్తారు. అప్పుడు ఏమి చేస్తావు? నువ్వు నిజం గా సీరియస్ గా ఉన్నావా?"

"ఇంటికి వెళ్ళాక నేను అమ్మ, నాన్న తో చెప్దాం అనుకుంటున్నాను. వాళ్ళు అన్న దాని బట్టి ఉంటుంది. నాకు చాయిస్ ఇస్తే సీరియస్ అనే చెప్తాను. కానీ ఇవన్నీ అయ్యే పనులంటావా? నాన్న ఒప్పుకుంటారా? అసలు నాన్న మళ్ళీ వాళ్ళని అడగడం పద్ధతి గా ఉండదేమో అని భయం గా ఉంది! ఏదీ డిసైడ్ చేసుకోవాలో తెలియటంలేదు డింపూ" అంది సరిత.

లోపల ఇన్ని ఆలోచనలు ఉన్నా, అమ్మా, నాన్న ని ఎయిర్ పోర్ట్ లో చూడగానే కళ్ళు పెద్దవి చేసుకొని అన్నీ ప్రస్తుతానికి మర్చిపోయి వెళ్ళింది. ఉంటున్న నెల రోజులూ బాగా గడపాలి అని అనుకుంటోంది. తీసుకువెళ్ళిన గిఫ్ట్స్ అందరికీ ఇచ్చి అందరినీ పలకరించింది ఇళ్ళకి వెళ్ళి. పిశ్వం మావయ్య ఇంటికి భయ పడుతూనే వెళ్ళింది. అనుకున్నట్లే మాటల్లో అడిగారు నాన్నగారిని.. సంబంధాల పిషయం.

నాన్నగారు ఇంకా ఆత్రం గా ఉన్నవి చెప్పండి తప్పకుండా చూస్తాం అని చెప్పారు. మళ్ళీ బెంగ మొదలయింది!

సరిత మొహం లో బెంగ ఇట్టే పోల్చవచ్చు! వాళ్ళ అమ్మ పసిగట్టి, ఒకరోజు భోజనాలు దగ్గర

అడిగింది ఏమిటి పిషయం అని. ఏమీ లేదు అని తప్పించుకుంది అయినా ఎప్పటికైనా చెప్పాలి. ఎలా చెప్పాలో తెలియదు! ఇంక 15 రోజులు ఉన్నాయి.. సరిత ప్రోగ్రాం లు అన్నీ టైట్ గా ఉన్నాయి. చెప్పాల్సిన సమయం వచ్చింది అని సరిత నాన్నగారు మెల్లిగా మొదలు పెట్టారు..

"ఒరే సరితా నీకు ఈ ట్రిప్ లో మేచ్ సెటిల్ చేసేద్దాం అనుకుంటున్నాం రా. నువ్వు రాక ముందు ఒక అబ్బాయి ని చూశాము వాళ్ళ ఫేమిలీ ని కూడా కలిసాము. అన్ని పిధాలా బాగుంది అనిపించింది. ఇంతకు ముందు చేసిన తప్పు చెయ్యకుండా ఈసారి అబ్బాయి ఫొటో చూసి "యస్" అన్నాకే పెళ్ళి చూపులు, మాటలూ అనుకుంటున్నాం. అబ్బాయి ని పెర్సనల్ గా చూసాం కాబట్టి ఫొటోలు మేము అడగలేదు నీకు ఇ-మెయిల్ చెయ్యమని చెప్పాము. ఎక్కువ టైమ్ లేదు కాబట్టి నీ మీద ప్రెషర్ అనుకోకపోతే మేము చూసిన 4 సంబంధాలలో ఏదో ఒకటి సెలెక్ట్ చేసుకో రా. అఫ్ కోర్స్ నచ్చితేనే." అని చెప్పారు.

నాన్న చెప్పింది పిని ఇంక ఆలశ్యం చెయ్యకూడదని తను చెప్పాల్సినది చెప్పింది. సరిత నాన్నగారు అస్సలు ఒప్పుకోలేదు. అది పద్ధతి కాదు అని తిరస్కరించారు.

"చూడమ్మా నీ సిట్యుయేషన్ బట్టి నీకు అలాంటి ఆలోచనలు రావడం తప్పుకాదు! దురదృష్టవశాత్తూ, ఆ అబ్బాయి ని నువ్వు అక్కడ కలవాల్సి వచ్చింది. కానీ అది పద్ధతి కాదమ్మ. పోనీ ఆ అబ్బాయి ఏమనుకుంటున్నాడో నీకు తెలుసా? నీతో ఎప్పుడైనా ఆ అబ్బాయి చెప్పాడా? అలా కానప్పుడు అమ్మాయివి అయ్యుండి నువ్వంతట నువ్వు లేదా మా ద్వారా అలా తెలియచెయ్యడం అస్సలు మంచిది కాదు. ఒక వేళ ఆ అబ్బాయి తనకు కూడా ఇష్టం అని తెలియబరిచినా వాళ్ళ ఫేమిలీ కూడా ఒప్పుకుంటేనే ఫ్యూచర్ లో బాగుంటుంది లేకపోతే నీకు ఇప్పుడు తెలియదు కానీ చాలా సమస్యలు వస్తాయి. ఎలాంటి మనిషి లో అయినా ఉన్న ఒక గొప్ప గుణం ఏదో తెలుసా? మరుపు! నువ్వు తెలిక గానే మర్చిపోగలవు. గుర్తు తెచ్చుకో ఒక్కసారి నిన్ను రిజెక్ట్ చేసిన అబ్బాయిని అసలు ఎలా మళ్ళీ ఇష్టపడ్డావు?"

ఆయన అలా అనేసరికి ఒక్కసారి సరిత భయాలన్నీ నిజాలయ్యి తన తీయటి ఆలోచనలు కుప్ప కూలిపోయాయి. ఏం మాట్లాడాలో తెలియక చెయ్యి కడుక్కొని తన గది లోకి వెళ్ళిపోయింది. ఎంత ప్రయత్నించినా నిద్ర పట్టకపోయే సరికి ఈ-మెయిల్స్ చూసుకుందాం అని తన మెయిల్ బాక్స్ తెరచి చూసేసరికి ఆశ్చర్యము గా కార్తీక్ ఈ-మెయిల్ ఉంది! ఏమిటా అని తెరిచి చూస్తే.. సరిత కోసం తనలో ఉన్న భావాలని వ్యక్తపరుస్తూ తనదైన శైలి లో క్లుప్తం గా తెలియపరిచాడు! అది చూసి ఆనందపడాలో.. బాధపడాలో తెలియదు కానీ అప్పటికప్పుడు మాత్రం చాలా ఆనందపడింది. పెంటనే తలుపు తెరిచి వాళ్ళ అమ్మా, నాన్నకి చెప్పి ఒప్పించడానికి ప్రయత్నిద్దాం అని చూస్తే ఇద్దరూ పడుకొని ఉన్నారు! రేపు చెయ్యొచ్చు అని ఆగిపోయింది.

కార్తీక్ కి తన సమాధానం ఇవ్వాలని మనసు ఉవ్విళ్ళూరుతున్నా చేతులు బంధించినట్లు అయ్యింది! ఇంకొక్క సారి వాళ్ళ అమ్మా, నాన్నలను అడిగి ఒప్పిద్దాం అనే ఆలోచనలతో రాత్రి అంతా నిద్ర పట్టలేదు. తెల్ల వారు ఝామున ఎప్పుడు నిద్రలోకి వెళ్ళిందో తెలియదు అలా కుర్చీ లోనే నిద్ర పోయింది.

అక్కడ కార్తీక్ పరిస్థితి కూడా ఒకప్పుడు సరిత పరిస్థితే! సరితకు తప్పకుండా సంబంధాలు

చూస్తారని తెలుసు! సరిత ప్రవర్తన బట్టి కార్తీక్ ని మళ్ళీ మామూలుగా చూస్తోంది అని తెలుసు కానీ అంతకన్నా ఎక్కువ ఉద్దేశ్యం తో చూస్తోందా లేదా అని తెలియదు!

* * *

"లే లేవే సరితా.. ఫోన్ వచ్చింది! అమెరికా నుండి సంబంధం చూసాం అన్నాము కదా ఆ అబ్బాయి చేసాడు లే" అని లేపింది వాళ్ళ అమ్మ.

"అమ్మా ప్లీజ్ అమ్మా.. నేను ఇప్పుడు మాట్లాడలేను! నీతోని నాన్నతోని మాట్లాడాలి అమ్మా చాలా ముఖ్యమైన విషయం! ప్లీజ్ నేను లేను అని చెప్పవా" అని బ్రతిమిలాడింది సరిత.

"అయ్యయ్యో ఉంది. పిలుస్తాను అని చెప్పేసాను. ఏం అనుకోకు రా మా అమ్మ కదా. ఏదో ఒకటి ఒక్క 10 నిమిషాలు మాట్లాడి పెట్టేయి లేకపోతే బాగుండదు" అని తిరిగి చెప్తుండగా వాళ్ళ నాన్నగారు కూడా వచ్చారు.

"ఏంటక్కడ ఆ అబ్బాయి ఫోన్ చేస్తే ఇక్కడ తీరిగ్గా మాటలు!? రామ్మా.." అని తొందర పెట్టారు.

"నాన్నా ప్లీజ్ వినండి. నేను కార్తీక్ గురించి చెప్పాలి మీ ఇద్దరికీ. నిన్నటి డిస్కషన్ ఇంకా అవ్వకుండానే ఇలా ఫోన్ అంటే ఎలా నాన్నా!? నాకు కనీసం ఫొటో అయినా చూపించారా అసలు? అలా కాదు నాన్నా ప్లీజ్ ఏదో ఒకటి చెప్పండి"

"మేము నువ్వు ఉన్నావ్ అని చెప్పాం. ఇప్పుడు మేము ఎదో ఒకటి చెప్పి లేదు అని చెప్పేకన్నా నువ్వు ఏదో ఒకటి మాట్లాడితే బాగుంటుంది. మాట్లాడినంత మాత్రాన ఒప్పుకోవాలని లేదు గా!? అసలు ఇంత త్వరగా కాల్ చేస్తాడు అని నేను అనుకోలేదమ్మా. పొరపాటు అయ్యింది ఈ ఒక్కసారి వెళ్ళి మాట్లాడు." అని చెప్పి పంపించారు!

* * *

"హలో?" అంది సరిత

"ఆ హలో సరితా. ఎలా ఉన్నారు? మీ పేరు బాగుంది ..."

"బాగానే ఉన్నా. థాంక్స్" అని సమాధానం ఇచ్చింది సరిత.

"సో? ఏం చేస్తున్నారు?"

"ఆ.. మ్ ఇప్పుడే లేచాను"

"ఓహో. రాత్రి ఆలస్యం గా పడుకున్నారా?"

"ఆ. సినిమా చూసా. హా హా హా కార్తీక్!!!??" అంటూ అమ్మ, నాన్న వైపు ఆశ్చర్యం గా చూసింది సరిత!

~~ End ~~

---

మీ సూచనలూ, సలహాలూ రచయిత్రి అరుణ బీరకాయల కి తెలియజేయండి.